నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,23 నవంబర్ 2024 8 పేజీలు

### ఆయిల్ సంస్థల అనుమతికి ముందు

## మత్స్యకారులను దృష్టిలో ఉంచుకోవాలి

**- ముఖ్యమంత్రిని కోరిన మల్లాడి, నాయకర్**





**అమరావతి/నర్సాపురం,మేజర్ న్యూస్:**రాష్ట్రంలో అయిల్ సంస్థలకు సముద్రంలో పని చేయుటకు గాను, ప్రభుత్వం అనుమతులిచ్చే ముందే, చుట్టుప్రక్కల మత్స్యకార ప్రాంతాల ప్రజలకు వేట అంతరాయ నష్ట పరిహారంగా, కంపెనీల నుండి ఒకే మొత్తంలో సొమ్మును అందించాలని కోరుతూ,శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి, సమస్యలను తెలిపిన, యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు,పంతం నానాజీ,

- తరువాయి 2లో..

### ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళనకు

# ఉపక్రమించిన జిల్లా కలెక్టర్

**- స్వయంగా ఓపి తీసుకొని ఆర్థోపెడిక్ విభాగంలో వైద్యం పొందిన కలెక్టర్**
**- పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కాంట్రాక్ట్ రద్దు**





**ఏలూరు, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గాడిలో పెట్టేందుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉపక్రమించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు 2 గంటల పాటు ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని అణువణువున పరిశీలించారు. సాధారణ పేషెంట్‌గా వైద్యం పొందిన కలెక్టర్.తొలుత కలెక్టర్ స్వయంగా ఓపి సెంటరు వెళ్లి తన ఫోన్ నెంబరు చెప్పి ఓపి తీసుకున్నారు. తీసుకున్న ఓపి నెంబరు ప్రకారం ఆర్థోపెడిక్ డాక్టర్‌ను సంప్రదించి కాలికి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్యులు వ్రాసిన మందుల చీటిని తీసుకొని మందులు ఇచ్చే కౌంటర్ వద్దకు వెళ్లి స్వయంగా మందులు తీసుకొని మందులను రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు నిమిత్తం రోగులు ముందుగా ఓపిసెంటర్‌ను తెలియజేయడానికి వ్యక్తిని ఏర్పాటు చేశారా లేదాఅని ఆరా తీశారు. అక్కడే ఉన్న అభా హెల్త్ కార్డు రిజిస్టేషన్ కేంద్రాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఆరా తీశు రు.రోగులకు అందించే అన్ని వ్యాధులకు సంబంధంచిన మందుల స్టాక్ గురించి, కొరత గురించి ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలుపైనరోగుల నుండి సిబ్బంది ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని ఆరాతీశారు. అదే విధంగా సదరన్ సర్టిఫికెట్ల కోసం వచ్చే రోగులు వేచిఉండటానికి సమయాన్ని వైద్యులను ఆరా తీశారు. డెంటల్ విభాగంలోని టాయిలెట్స్ ను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ రన్నింగ్ వాటర్ ఉందా లేదా అని గమనించారు. డా.యన్.టి.ఆర్. వైద్య సేవలు కౌంటర్ ను, ట్రీట్ మెంట్ సెంటర్లను, రసాయన పాథాలిజి సెంటర్‌ను, బ్లడ్ బ్యాంక్, ప్లేట్ లేట్స్, ఐసియూ,సర్జికల్ ఐసియూ,వాష్‌రూమ్స్,డయాలసిస్‌యూనిట్, ఎంఆర్ఐ స్కానింగ్,తదితర విభాగాలను కలెక్టర్ క్షుణంగా పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవలు విధులు నిర్వహిస్తున్న

- తరువాయి 2లో..





### టీడీపీ శాశ్వత సభ్యత్వ నమోదుకు

## అనూహ్య స్పందన

**- ఎంపీ పుట్టా మహేష్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత నమోదు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది.ఎంపీ పిలుపుతో ఏలూరుపార్లమెంట్ పరిధిలోని నాయకులు శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తొలిరోజు ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున 20 మంది నాయకులు చెల్లించి ఎంపీ సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకునేందుకు మరికొందరు నాయకులు సిద్ధంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. తన పిలుపుకు స్పందించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం

- తరువాయి 2లో..





### కేంద్ర మంత్రి వర్మ తండ్రి సూర్యనారాయణ రాజుకు

## నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్, జెసి

**భీమవరం,మేజర్‌న్యూస్:**జిల్లాకలెక్టర్‌చదలవాడ నాగ రాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్ళి వారి తండ్రి సూర్యనారాయణ రాజు పార్థివదేహంపై పుష్పగుచ్చాలను ఉంచి ఘనంగానివాళులర్పించారు.కేంద్ర మంత్రిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. వారి తండ్రి గురించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి తండ్రి సూర్యనారాయణ రాజు అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు.

### కొయ్యలగూడెం ప్రధాన కూడలిలో

## కోట్ల విలువైన టోల్ గేట్ స్థలం కనుమరుగు ?

**- కబ్జాకు గురైనా కళ్ళు, చెవులు మూసుకున్న ఆర్‌అండ్‌బి, రెవెన్యూ అధికారులు...**
**- 1964లో ఆర్ అండ్ బి, పంచాయతీ నిధులతో నిర్మించి సిమ్మెంట్ డ్రెయిన్ వదిలి, రోడ్డు వైపునకు మరో డ్రెయిన్ నిర్మించిన ఎన్.హెచ్. అధికారులు**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజక వర్గానికి ప్రధానసింహద్వారమైన కొయ్యలగూడెం కూడలిలో కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలు పరాధీనమైనా సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు తమకు ఏమీపట్టనట్లుగా కళ్ళు,చెవులు మూసుకున్నారు. గతంలో 7వ నెంబరు జాతీయ రహదారి, (ప్రస్తుతం 516డి)ను ఆనుకుని కొయ్యలగూడెం ప్రధాన కూడలి ప్రదేశంలో ఉన్న రోడ్లు భవనాల శాఖకు చెందిన సుమారు 100 గజాలు టోల్‌గేట్ స్థలం జాతీయరహదారి నిర్మాణ సమయంలో మూడు సంవత్సరాల క్రితం పూర్తిగా ఆక్రమణలకు గురై పూర్తిగా కనిపించకుండా పోయింది. ఆ సమయంలో సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు తమకు ఏమీ పట్టనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఒక ప్రైవేటు వ్యక్తికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ భవనం వెలిసింది. 1976 సం.రం. వరకూ ఆర్‌అండ్‌బీ శాఖకు అద్దె చెల్లించి, ఉడిపి కాఫీ హొటలను ప్రతి సంవత్సరం

- తరువాయి 2లో..

## కొయ్యలగూడెం ప్రధాన కూడలిలో

# కోట్ల విలువైన టోల్ గేట్ స్థలం కనుమరుగు ?

మొదటిపేజీ తరువాయి

అద్దెచెల్లించేలా హోటల్‌నడిపేవారు. కాల్రక్రమంలో సంబంధిత అధికారులు ఈ స్థలం విషయం మర్చిపోయారు. పరింపూడి రెవెన్యూ గ్రామానికి చెందిన సర్వే నెం.467/3లో ఈ టోల్ గేట్ స్థలం 2 సెంట్లు (సుమారు 100గజాలు) ఉంది. ఈ స్థలంలో ఉన్న ఉడిపి హోటల్ తీసివేసిన తరువాత ఖాళీగా ఉన్న ఈ స్థలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించాలని ఆ పార్టీ నాయకులు భావించారు. రాజీవ్ గాంధీ మరణానంతరం ఈ ప్రాంతానికి పర్యటనకు వచ్చిన అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి కనుమూరి బాపిరాజుతో కాంగ్రెస్ నాయకులు ఈ స్థలంలో పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టించారు.అయితే, ఈ 7వ రాష్ట్ర నంబరు రాష్ట్ర రహదారిని,ఖమ్మం జిల్లా తల్లాడ నుంచి దేవరపల్లి వరకూ ప్రపంచ బ్యాంకు నిధులతో విస్తరించినప్పుడు ఈ టోల్ గేట్ స్థలంలో కూడలిలో ఉన్న వినాయకుడి గుడిని ఇక్కడ నిర్మించాలని కొందరు పెద్దలు ఆలోచన చేశారు. అయితే కాంగ్రెస్ నాయకులకు వారికి అవగాహన కుదరక ఈ ప్రతిపాదన ఫలించలేదు. ప్రస్తుతం సదరు టోల్ గేట్ స్థలం కోట్ల రూపాయలు ఉంటుందని స్థానిక పెద్దలు చెబుతున్నారు. 3 సంవత్సరాల క్రితం 7వ నంబరు రాష్ట్ర రహదారిని 516–డి నంబరుతో జాతీయ రహదారిగా గుర్తించి, అభివృద్ధి చేసిన సమయంలో రోడ్డు వెడల్పు చేయడానికిఅధికారులుపయత్నించారు.అయితే,కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టిన తరువాత, ఆపార్టీ నాయకులు స్వంత నిధులతో అక్కడ 4 అడుగుల ఎత్తున పునాదులు నిర్మించి, చుట్టూ కాంక్రీట్ స్థంభాలు వేయించారు. ఆ సమయంలో టోల్ గేట్ స్థలం ఆక్రమణలపై ఓ ప్రముఖ దినపత్రికలో లక్షల రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు పరాధీనంశీర్షికతో (2014లో)వార్తాకథనం ప్రచురిత మైంది.అప్పుడు మేల్కొన్న రెవెన్యూ అధికారులు స్థానిక పరింపూడి వీ.ఆర్.ఓపై చర్యలు తీసుకోవడంతో పాటు కొద్దిరోజులు పాటు ఆ వీఆర్ ఓ ను ఆ స్థలం వద్దే కాపలా ఉండి, నిర్మాణాలు జరగకుండా చూడాలని జిల్లా, మండల రెవెన్యూ అధికారులు ఆదేశించారు. (అప్పటి నుంచి (2020) సం.నుంచి 2022 వరకూ అప్పటి కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ఫౌండేషన్ అలాగే ఉంది. జాతీయ రహదారిగా అభివృద్ధి చేసే సమయంలో ఆ ఫౌంఫౌండేషన్ ను తొలగించారు. కానీ, కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆ స్థలం తమదేనంటూ వాదించి, ప్రతిఘటించడంతో రెవెన్యూ, ఆర్ అండ్‌బి అధికారులు పక్క చూపులు చూస్తూ, వెళ్లిపోయారు. ఫలితంగా సదరు స్థలంలో ఒక ప్రైవేటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగిపోయింది.

ఇదిలా ఉండగా, 1964 సం.రం.లో స్థానిక పరింపూడి పంచాయతీ. ఆర్‌అండ్‌బి శాఖ చెరిసగంనిధులు భరించి కొయ్యలగూడెం లో జంగారెడ్డిగూడెం, నల్లజర్ల కన్నాపురం, కొవ్వూరు రోడ్ల వైపు సుమారు 50 మీటర్ల పొడవున సిమెంటు డ్రెయిన్లు నిర్మించారు. వాటిని పట్టించుకోకుండా జాతీయ రహదారుల శాఖ అధికారులు పురాతన డ్రెయిన్ ను వదిలివేసి, రోడ్డు వైపున కొత్తగా కాంక్రీట్ డ్రెయిన నిర్మించారు. ఈ డ్రెయిన్ నిర్మాణం వల్ల రోడ్డుకు ఇరువైపుల కలిసి మూడు మీటర్లు రోడ్ భాగం కుచించుకుపోయి, రోడ్డు వెడల్పు తగ్గిపోయింది. ఈ పరిస్థితులు గమనించిన స్థానికులు కొందరు అప్పట్లో విమర్శలు గుప్పించినా అధికారులు పట్టించుకోలేదు.

## పది ప్రాంతాలలో లయన్స్ ఆధ్వర్యంలో డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు



**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఓ.ఎన్.జి.సి. కాంట్రాక్టర్ల అసోసియేషన్ బిల్డింగ్‌లో నిర్వహించిన డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు మరియు డయాబెటిక్ అవేర్నెస్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడింది. ఇందులో అక్కడి యోగా క్లాసులకు వచ్చే సుమారు 100 మందికి డాక్టర్ అశోక్ కుమార్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అశోక్ కుమార్ మాట్లాడుతూ చక్కెర వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ప్రాణాంతక వ్యాధిగా వుండటం ఆందోళన కలిగించే అంశంగా వుందన్నారు. చికిత్స మరియు మందుల వినియోగంతో పాటు క్రమంతప్పకుండా వ్యాయామము చేయాలని సూచించారు. డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు క్లబ్ ప్రెసిడెంట్ మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త నేతృత్వం వహించగా, క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మి వసంత కుమారి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుప్త మాట్లా డుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన శైలి డయాబెటిస్ రోగులు పెరగడానికి కారణమవుతోందని అన్నారు. ఈ నెలలో వచ్చిన ప్రపంచ డయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 10 ప్రదేశాలలో 1500 మందికి డయాబెటిక్ స్క్రీనింగ్ మరియు అవేర్నెస్ క్యాంప్స్ నిర్వహిం చబోతున్నట్లు తెలియచేశారు. పది ప్రాంతాలలో నిర్వహించనున్న డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు మరియు డయాబెటిక్ అవేర్నెస్ కార్యక్రమాల తాలుకు బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యోగా మాస్టర్ బిక్కిన శివను సత్కరించారు.

# బాంధవ్యాల కోసమే వనమహోత్సవం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:** స్నేహబాంధవ్యాలు మెరుగుపరచుకోవడం కోసమే వనమోత ్సవాలు నిర్వహించడం జరుగుతుందని ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ మానవ సంబంధాలు దూరమవుతున్న నేటి సమాజం లో ఇలాంటి వనమోత్సవాల ద్వారా బాంధవ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ. ప్రకృతి ఒడిలో కొంత సమయం గడపడం ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు, బాంధవుడు మెరుగుపడతాయన్నారు,

అలాగే ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు నిర్వహించే కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పరిరక్షణ సమితి చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సందర్భంగా ఆయన కోరారు. ప్రధానంగా మానవాళికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ పై ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతునిస్తూ వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులుతమ కుటుంబ సభ్యులతో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి గోళ్ళ నాగేశ్వరరావు, వేల్పుల సూరిబాబు, కరో సత్యనారాయణ, రౌతు సహదేవుడు,కోరాడ నారాయణ రావు, జోగా సుకుమార్రావు, సిరి ఫుడ్ కృష్ణ, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, కోట శ్రీనివాస చక్రవర్తి తదితరులు నాయకత్వం వహించారు.

# గంజాయి రవాణాకు గిరిజనులు దూరం కావాలి

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలు గంజాయి పంట, రవాణా, చెడు వ్యవహారాలకు దూరం కావాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు చేరువ కావాలని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు మేరకు రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా వై.రామవరం మండలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా ఒడియా కొప్పులకోట గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాలు గిరిజనులతో నిర్వహించారు. గిరిజనులకు దుప్పట్లు, ఆకుకూర విత్తనాలు పంపిణీ చేశారు. అలాగే గిరిజన పిల్లలకు పుస్తకాలు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేసారు.

## ఆయిల్ సంస్థల అనుమతికి ముందు మత్స్యకారులను దృష్టిలో ఉంచుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా యానాం మత్స్యకారనాయకులు. అనంతరం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా ఈ బృందం కలిసింది.

## ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్షాళనకు ఉపక్రమించిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

డాక్టర్ల సమయం, పేర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిశుభ్రంగా ఉండాలని, పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత కాంట్రాక్టురద్దు పరుస్తామని కలెక్టర్ హెచ్చరించారు. దోమల నివారణకు వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలని కార్పోరేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఇకపై తరచూ ఆసుపత్రిని సందర్శిస్తామని రోగులు, ప్రజలు చెప్పిన సమస్యలు తెలుసుకోవడంతోపాటు రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. డెలివరీ కేసుల నిమిత్తం వచ్చిన బంధువులు వేచిఉండే గదిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.ఎస్. రాజు, డిఎంహెచ్ ఓ డా.ఎస్. శర్మిష్ట, డిసిహెచ్‌ఎస్ డా.పాల్ సతీష్ కుమార్,ఆర్.ఎం.ఓ. డి.దుర్గాకుమార్, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

మొదటిపేజీ తరువాయి

తీసుకునేందుకు ముందుకు వచ్చిన నాయకులను ఆయన అభినందించారు.శాశ్వత సభ్యత్వ నమోదుకు సహకరించిన నాయకులకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.సాధారణ ,శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా అత్యధిక సభ్యత్వాలు చేసి ఏలూరు పార్లమెంటును ఆదర్శంగా నిలపాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళారంగ సేవకులకు ఘన సత్కారం

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** కోనసీమ ప్రాంతంలో అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం స్థాపించి కవులు, కళాకారులను, సమాజసేవకులను సత్కరించి ప్రోత్సాహించడం కళారంగాన్ని గౌరవించడమే అన్నారు. అంతరించుపోతున్న కళారంగాన్ని కాపాడుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాజమహేంద్రవరం స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఎస్పీ కె.నరసింహారావు అన్నారు. గంగలకుర్రులో అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను కళాపీఠం కన్వీనర్ అరిగెల బలరామమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కవులు, రచయతలు, కళాకారుల విశిష్టతను ప్రస్తుత తరానికి తెలిసేలా అవగాహనలు కల్పించడవేకాకుండావాటిప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా కవితా పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో పర్యావరణ పరిరక్షణ వచన కవితా పోటీలలో రాజమహే ంద్రవరంకు చెందిన అంజనాగాయత్రికి కవితా పురస్కారం, షేక్ ఖాథర్ వలీకి కళా పురస్కారం, ఇంటిలిజెన్స్ ఎస్సై జి.రామకృష్ణకు కవితా ప్రోత్సాహక పురస్కారం, యల్లమిల్లి నాగసుధాకొండకు సేవా రంగం పురస్కారాలను అందజేశారు.

## మేడిది చిన్నాకు పితృవియోగం

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట పీహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మేడిది జానకీ రంగ ప్రసాద్ (చిన్నా)కు పితృవియోగం కలిగింది. చిన్నా తండ్రి మేడిది గోపాలం (87) శుక్రవారం ఉదయం ఇంటివద్దే మృతి చెందారు.

ఆయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గోపాలం అంబాజీపేటలో ప్రముఖ కొబ్బరి వ్యాపారిగా, అభ్యుదయ రైతుగా పేరుగాంచారు. గోపాలం మృతి పట్ల పలువురు సంతాపం తెలిపి ఆయన కుమారుడు చిన్నాను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

# సాహసానికి మరో పేరు గ్రామ సర్పంచ్ మేరీ నవ రత్నకుమారి

– పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించిన దళిత మహిళ

– ఆమెపై అసత్య ప్రచారాలను నిరూపించలేక పోయారు



కైకలూరు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ సర్పంచ్ అయినటువంటి దానం. మేరీ నవరత్న కుమారి ఉన్నతమైన పదవి చేపట్టిన దగ్గర నుండి కొంతమంది దుర్మార్గులు దళితులని ఉన్నతనమైన స్థానంలో చూడలేని వారు ఉద్దేశ పూర్వకంగా ఆమెపై బురద చల్లే కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. కానీ ఏ విషయంలో కూడా వారు ఆమెపై చేసిన అసత్య ప్రచారాలు నిరూపించలేకపోయారు. కూటమి నాయకులు గోట్రు పాట్రిక్ పాల్ మాట్లాడుతూ దానం మేరీ నవరత్న కుమారి కైకలూరు సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటినుండి పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించడమే కాక దళితుల పక్షాన నిలబడి ఎప్పటినుండో అభివృద్ధికి నోచుకోని అంబేద్కర్ భవన నిర్మాణ అభివృద్ధికి నాంది పలికి వారి సొంత ఖర్చులు సుమారు ఎనిమిదిన్నర లక్షల పైచిలుకు నిర్మాణం కొరకు వెచ్చించి అక్కడ దళితులకు ఒక స్థానం పదిలపరిచిన వీర మహిళ మేరీ నవరత్న కుమారి అన్నారు. భగవంతుడు వారికి కలుగజేసిన దానిలో నుండి ఎంతోమందికి ఎన్నో విధాలుగా దళిత కుటుంబాల్ని ఆదుకున్న కుటుంబం వారు. కాబట్టే కైకలూరు ప్రజలు వారికిఅంత ఉన్నతమైన పదవిలో నిలబెట్టారు. గ్రామపంచాయతీలో పైపులు ఇవ్వటంలో గాని,టాప్ కనెక్షన్స్ ,ఇంటి ప్లాన్స్ అప్రూవల్స్లో ,హౌస్ టాక్స్ విషయాల్లో గానీ, అవినీతి లేకుండా సమన్వయంతో సంబదిత అధికారులు అందర్నీ కలుపుకొని ఇప్పటివరకు ఉన్న సెక్రటరీలతో సహా పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు.అలాగే దళిత క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కామినేని శ్రీనివాసరావు సహకారంతో అందర్నీ కలుపుకు ంటూ దళితుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముందుకు వెళుతున్న నవరత్న కుమారిని అభినందన ఉంచాల్సిన అవసరం ఉంది. అటువంటి వారి మీద,అటువంటి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్న వారిని ఉపేక్షించి పని లేదు. దళిత నాయకులు దళిత సంఘాల వారు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 6మద్యం సీసాల స్వాధీనం



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నిర్వహి ంచిన దాడులలో పోడూరు మండ లం గుమ్మలూరు గ్రామానికి చెంది న కొత్తకోట శ్రీనును అరెస్టు చేసి అతని వద్దనుండి 6మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ అన్నారు.

# కేంద్ర మంత్రి వర్మ తండ్రి సూర్యనారాయణకు నివాళులు



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు పార్లమెంటు సభ్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ,తండ్రి సూర్యనారాయణ రాజు మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన భౌతిక కాయం సందర్శించి వారి తండ్రి ఆత్మకు మోక్ష ప్రాప్తి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని బిజెపి నాయకులు తెలియజేశారు. ఈసంతాప కార్యక్రమములో భారతీయ జనతా పార్టీ పాలకొల్లు పట్టణ శాఖ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, ప్రధాన కార్యదర్శి కొల్లి కొండా ప్రసాద్, ఉన్నట్ల కబర్ది,డిటిడిసి బాబు ,సీనియర్ నాయకులు కొల్లి నరసింహమూర్తి,మాంటిస్సోరి కలిదిండి కృష్ణ వర్మ ,యినుకొండ శేషాద్రి, పెచ్చెట్టి శేఖర్, పసుపులేటి నందబాబు, డాక్టర్ రఘురామరాజు ,చెరుకూరి శ్రీనివాస రావు తదితరులు సంతాపం తెలిపారు.

# కుష్టు రోగుల కాలనీలో జవాన్ కుమారుడి పుట్టినరోజు వేడుకలు



పాలకోడేరు,మేజర్ న్యూస్: కనీసం కొంతమందికైనా ఆకలి తీర్చాలనే ముఖ్య ఉద్దేశంతో తన కుమారుడి పుట్టినరోజు వేడుకలు లెప్రసీ కాలనీలో రోగుల మధ్య జరిపారు. శృంగ వృక్షం దుండిపేట ప్రాంతానికి చెందిన దుండి భీమరాజు భద్రాచలంలో సిఆర్పిఎఫ్ జవాన్గా పనిచేస్తు న్నాడు. ఈయన కుమారుడు ధనుష్ చంద్ర పుట్టినరోజు వేడుకను శృంగ వృక్షం ప్రాస్కోగ్నా మెమోరియల్ లెపర్సీ కాలనీలో శుక్రవారం నిర్వహించారు. జవాన్ తండ్రి చంద్రపాల్,తల్లి దీనమ్మ, భార్య మౌనిక దేవి,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సమక్షంలో లెప్రసీ రోగుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా 70 మంది లెప్రసి రోగులకు అన్నదానం చేశారు. అయితే ఎంతో ఆర్భాటంగా చేసుకోవలసిన పుట్టినరోజు వేడుకను లెప్రసి కాలనీలో జరుపుకోవడం పట్ల జవాన్ భీమరాజును స్థానికులు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా జవాన్ భీమరాజు తన కుమారుడి పుట్టినరోజు లెప్రసి కాలనీలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

గతంలో కూడా ఇక్కడే చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా వీళ్ళందరీ మధ్య ఇక్కడే కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుండి అశోక్,నరసింహ,జంగం చిన్న,జి పెద్దిరాజు,మంద ప్రవీణ్,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# 160 లీటర్ల నాటు సారా స్వాధీనం : ఒకరి అరెస్టు



చింతలపూడి,మేజర్‌న్యూస్: సీఐ రవీందర్ నాయక్‌కి రాబడిన సమాచారం మేరకు శుక్రవారం పోలీస్ అధికారులు నాగిరెడ్డిగూడెం గ్రామ పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలను నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పై ఒక మూటను తీసుకుని వెళు తుండగా అతనిపై అనుమానం కలిగిన పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లలో నాటు సారా కలిగి ఉన్న దానిపై నాటు సారాను తనిఖీలు చేయగా 160 లీటర్ల నాటు సారాగా ఉన్నట్లు వడిత్య శ్రీను అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతనిపై కేసు నమోదు చేశారు.

ఎస్ఐ కుటుంబరావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎవరైనా నాటు సారా తయారు చేసిన లేదా అమ్మకాలు చేసిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా తయారీ దారులు లేదా అమ్మకం దారుల సమాచారాన్ని ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440796674 గాని,ఎస్సై ఫోన్‌నెంబర్ 9440796675 గాని డయల్ 112కుగాని సమాచారాన్ని తెలియ చేయాలని తెలిపారు.

# నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1లక్ష విరాళం



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు తణుకు గ్రామానికి చెందిన ముళ్ళపూడి మణికంఠ సతీమణి సుష్మ రూ.1లక్ష11వేల116లు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందించారు.దాతకు ఆలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం నిత్యాన్నదాన్న బాండును, స్వామివారి ప్రసాదాలను దాతకు అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి అభినందించారు.

# నేడు జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం



ఏలూరు,మేజర్‌న్యూస్:జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో శనివారం లయన్స్ క్లబ్ హాల్‌లో జరిగే మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సన్నాహక సమావేశం స్థానిక ఏలూరు జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో ఈ సందర్భంగా భజంత్రీశ్రీనివాసరావు మాట్లాడుతూ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ఏఐటియుసి ఏలూరు జిల్లా ఇన్చార్జి చలసాని రామారావు, యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ఎ.రంగనాయకులు, ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ శ్రీనివాస డాంగే,కె బుచ్చిబాబు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే విగ్నేష్,కార్యనిర్వాహక అధ్యక్షులు టి. బాబు,సి.పి.ఐ మండలం కార్యదర్శి జె.వి.రమణ రాజు,ఏఐటియుసి ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు,జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి కుంచెవసంతరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఏలూరు నగర కార్పొరేషన్,నూజివీడు,జంగారెడ్డిగూడెం, మున్సి పాలిటీ చింతలపూడి నగర పంచాయతీలో గల మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు కసింకోట నాగేంద్ర,యలగాడ దుర్గారావు,శివ కుమార్,బంగారు మధు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర శెట్టిబలిజ సంఘ చైర్మన్ కుడుపూడిని కలిసిన నాయకులు



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర శెట్టిబలిజ సంఘ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయుచున్న కుడుపూడి సత్తిబాబును విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ సంఘం భవనంలో శుక్రవారం ఉదయం మండలం లోని రామన్నగూడెం శెట్టిబలిజ సంఘ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి చిన్న వెంకన్న చిత్రపటాన్ని ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో జుట్టుగ శ్రీనివాసరావు, పెచ్చెటి నాగరాజు,పూతినీడి మోహన్ రావు పాల్గొన్నారు.

# పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** పొగాకు పంటలో నియంత్రణ పాటించి లాభసాటి అయిన పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు,వ్యవసాయ శాస్త్రవేత్తలతో చర్చావేదిక నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మహిళా సంఘాలు ఆచరించవలసిన సప్తసూత్రాలు తెలిపే గోడ పత్రికను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పొలంలో రైతులు అడుగులు వేస్తేనే మనం అన్నంలోచేయిపెట్టగలమనే వాస్తవాన్ని ఎప్పటికీ మరువకూడ దన్నారు. అటువంటి రైతుకు అన్ని విధాలా అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పొగాకు మూలంగా కలిగే రుగ్మతలు,అనార్థాలు, దుష్ప లితాలు దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిసారించాలని సూచించారు. ఆయిల్ ఫామ్,అపరాలు, మొక్కజొన్న, ఉధ్యాన పంటల సాగుపై దృష్టిసారించాలన్నారు. పొగాకు కన్నా పెట్టుబడి తక్కువ, మంచి ఆదాయం వచ్చే పంటలు ఉన్నాయని, ఆయా పంటల ద్వారా అధిక ఆదాయం పొందుతున్న ఆదర్శ రైతులు ఉన్నారన్నారు. ఒకేసారి మార్పు చెందమని కోరడంలేదని అన్నారు.

ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పొగాకుకు ప్రత్యామ్నాయంగా పంట సాగుకు బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరమన్నారు.పారిశ్రామిక రంగానికి ఇస్తున్న విధంగా ప్రోత్సహకాలను వ్యవసాయ రంగానికి అందించాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, ప్రిన్సిపల్ సైంటిస్టు సుబ్బయ్య, ఉధ్యానశాఖ డిడి ఎస్. రామ్మోహన్, రిసోర్స్ పర్సన్ జివిఎల్‌కె ప్రసాద్,డాట్ సైంటిస్టు ఫణికుమార్, ఆచార్యఎన్‌జి రంగావిశ్వవిధ్యాలయం సైంటిస్టు రాఘవరెడ్డి, సైక్రియాటిస్టు కోమలి,పలువురు పొగాకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం నార్త్ గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని ఆర్డీవో దాసిరాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సేవ కేంద్రంలో వరి తేమశాతం తెలిపే టెక్నికల్ మిషన్ ను రిజిస్టర్లు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. ఇంతవరకు రైతు సేవ కేంద్రం ద్వారా రైతులు నుండి ఎంత ధాన్యం సేకరించారు. సంబంధించిన రైతుల ఖాతాలలో 48 గంటలలో డబ్బులు జమ అవుతున్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఇంకా ఎంతమంది రైతులు కోతలు కొయ్యాలి కల్లాల్లో ఉన్న ధాన్యము వివరాలను ఎప్పటికప్పుడు సంబంధించిన అధికారులు తెలుసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

గోనే సంచులు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. వాతావరణంలో మార్పులు ఉన్నందున రైతులు తొందరపడి మధ్య దళారులు మాటలకు మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయాలని ఆర్డీవో దాసిరాజు కోరారు. ఈ కార్యక్రమంలోరైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆహార భద్రతలో ఆక్వాకల్చర్ పాత్రను గుర్తిద్దాం

**– ది వాటర్ బేస్ లిమిటెడ్ అధ్యక్షులు రమాకాంత్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఆహారభద్రతలో ఆక్వాకల్చర్ పాత్రను గుర్తించాల్సి ఉందని దివాటర్ బేస్ లిమిటెడ్ అధ్యక్షులు రమాకాంత్ ఆకుల తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న జీవనోపాధి,ఆహార సరఫరా,పర్యావరణ సుస్థిరత్వానికి సమర్థవంతంగా మద్దతు ఇస్తున్న ఆక్వాకల్చర్ ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తుందన్నారు. సహజ జల వనరుల నుండి అదిక మొత్తములో చేపలు, రొయ్యలు పట్టడం మరియు పర్యావరణ సవాళ్ళ కారణంగా సహజంగా లభించే మత్స్య ఉత్పత్తి తగ్గుతున్నవేళ, ఆక్వాకల్చర్ పెరుగుతున్న మాంసాహార డిమాండ్‌ను తీర్చడంలో ఆశాజ్యోతిగా నిలుస్తోందన్నారు. ఇది సుస్థిరంగా అధికనాణ్యత గల ప్రోటీన్ అందించగల సామర్థ్యంతో, ప్రపంచ ఆహార భద్రతను కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోం దన్నారు. సీఫుడ్ అత్యధిక పోషకాలు కలిగిన ప్రోటీన్ అందించగల ఉత్తమ వనరులలో ఒకటి అని,సీ ఫుడ్ ముఖ్యంగా చేపలు రొయ్యల వంటివి సులభంగా జీర్ణమయ్యే ముఖ్యమైనఅమినో ఆమ్లాలు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు,సెలీనియం, ఐయోడిన్, జింక్ వంటిసూక్ష్మ పోషకాలను కలిగి ఉంటాయన్నారు. ప్రపంచ జనాభా8బిలియన్లకు పైగా పెరుగుతున్నప్పుడు, ఇటువంటి అధిక నాణ్యత గల ప్రోటీన్‌కు డిమాండ్ పెరుగుతోందని, ఆక్వాకల్చర్ ఈప్రోటీన్ లోటును తీర్చగలసామర్థ్యాన్నికలిగి ఉందన్నారు.

ఇటీవల కాలంలో, ప్రపంచ వ్యాప్తంగా ఆక్వాకల్చర్ ఉత్పత్తి అభివృద్ధి చెందిందని, ఇప్పుడు ఇది మొత్తం సీఫుడ్ వినియోగంలో 50 శాతం పైగా అందిస్తోందన్నారు. ఆక్వాకల్చర్ ముఖ్యంగా సాంకేతికత అభివృద్ధి, మెరుగైన యాజమాన్య విధానాలు, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు, పెరుగుతున్న అవగాహన వల్ల సాధ్యమైందని చెప్పారు.

కొత్త సాంకేతిక పరిజ్ఞానాలలో పెట్టుబడులు పెట్టడం సుస్థిర ధ్రువీకరణ ప్రమాణాలను ప్రోత్సహించడం, సమతుల ఆహారంలో సి ఫుడ్ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం వంటివి చేయాలని సూచించారు.

## యాంటీబయోటిక్‌లు వినియోగం ఆపండి

**– మైక్రోబయాల్ అవగాహన వారోత్సవాలలో జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా భవిష్యత్ ను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో వరల్డ్ ఎఎంఆర్ అవేర్ నెస్ వీక్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి మనిషిరోగనిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిం చుకోవచ్చని తెలిపారు. అవసరం లేని మందులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అవసరానికి మించి యాంటీ బయోటిక్‌లు వినియోగం చేయకూడదన్నారు. డాక్టరుని సంప్రతి ంచకుండా స్వయంగా మందులు వినియోగించ వద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ ఎం.ఎస్.రాజు, డిఎంహెచ్ఓ డా.ఎస్. శర్మిష్ట, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్, ఆర్.ఎం.ఓ.డి.దుర్గా కుమార్, మైక్రోబ యాలజీ హెచ్ఓడి శశిధర్,ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి,వైద్య కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ళు

**– అమ్మకం మిల్లుల ఎంపికకు రైతుకే పూర్తి స్వేచ్ఛ : జెసి**





**పాలకోడేరు,మేజర్ న్యూస్:** పాలకోడేరు మండలం గరగపర్రు రైతు సేవా కేంద్రాన్ని, మిల్లులకు తరలిస్తున్న ధాన్యం లారీలను శుక్రవారం జిల్లా జాయింటు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. అక్కడ ఉన్న రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ మీకు సకాలంలో గోనెసంచులు ఇచ్చారా, సంబంధిత అధికారులు, సిబ్బంది మీ వద్దకు వచ్చారా, ధాన్యం డబ్బులు జమ అయ్యాయా అడగగా బాగున్నాయి అని రైతులు చెప్పడంతో జిల్లా జాయింటు కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరను పొంది ఆర్థికంగా బలపడాలని రైతులకు జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. రైతు సేవా కేంద్రంలో కొనుగోలు చేసే సమయంలో తూకం,తేమ శాతం,రికార్డుల నిర్వహణ, డేటా ఎంట్రీలను పరిశీలించారు. గోనే సంచులు,గోదామును పరిశీలించి, చిరిగిన గొనే సంచులను వేరే చోట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లోను చిరిగిన గోనే సంచులను రైతులకు ఇవ్వవద్దని జిల్లా జాయింటు కలెక్టరు స్పష్టం చేశారు.రైతులు అమ్మిన ధాన్యానికి 48 గంటలలోపు రైతు అధారు అనుసంధానిత బ్యాంకు ఖాతాలో ధాన్యం సొమ్ము జమచేయడం జరుగు తుందన్నారు. రైతుల ధాన్యము రైసు మిల్లుకు చేరుకోవడానికి అవసరమైన అంచనా సమయం, రవాణా కాబడిన సమయం, దూరం నిర్ణయించడం జరిగింద న్నారు. సకాలంములో రైతుల ధాన్యమును త్వరితిగతిన దిగుమతి కాబడే విధముగా తగు హమాలీలను,ఇతర అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు యన్.భారతి విజయలక్ష్మి, మండల వ్యవసాయశాఖ అధికారి వి.నారాయణ రావు, రైతుసేవా కేంద్రం పాల్గొన్నారు.

# పౌర సరఫరాల ఎండీ పర్యటన : రైతులతో ముఖాముఖీ





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మనజిర్ జిలానీ సమూన్ శుక్రవారం భీమడోలు మండలంలో పర్యటించారు. తొలుత పాతూరు వద్ద గల పౌరసరఫరాల సంస్థ మండల స్థాయి గోదామును పరిశీలించారు. అక్కడ పనితీరు గురించి జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి,సివిల్ సప్లైయ్స్ డీఎం శ్రీలక్ష్మి ఎండీకి వివరించారు.

అనంతరం పోలసానిపల్లిలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి వివిధ విభాగాల పనితీరు పరిశీలించారు. గౌనెసంచులను తనిఖీ చేసారు.రైతులతో మమేకమై వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మిన తర్వాత రైతుల అకౌంట్ కు 24గంటల లోపుగా జమ అయిన నగదు సమాచారపు మెసేజ్‌లను ఎండీ స్వయంగా రైతుల వద్ద పరిశీలించారు. తేమ శాతం రైతు వద్ద చూసినదే ఫైనల్ అని అన్నారు. ఈసందర్బంగా ధాన్యం సేకరణ బాధ్యత తీసుకున్న డీసీసీబి డీసీవో ఏ.శ్రీనివాస్ ధాన్యం సేకరణ చెల్లింపులు వివరాలు తెలిపారు. భీమడోలు ఏడీ ఉషారాజకుమారి,ఏవో ఉషారాణి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం సేకరణ తేమశాతం లెక్కింపు ఇతర అంశాలను వివరించారు. తహసీల్దార్ రమాదేవి అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం అమ్మకాలలో రైతులకు అధిక ప్రయోజనం చేకూరాలి

**– అధికారులకు పౌరసరఫరాల శాఖ విసి డా.మనజిర్ జిలాని ఆదేశం**

**తాడేపల్లిగూడెం/పెంటపాడు,మేజర్ న్యూస్:** పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ విసి అండ్ ఎండి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ విస్తృత పర్యటన చేసి కోతకు వచ్చిన పంట పొలాలు, నూర్పిడి అయిన కళ్ళాలు, రైస్ మిల్లు,సిడబ్ల్యూసి బఫర్ గోడౌన్ లను శుక్రవారం సందర్శించి రైతులతో, రైస్ మిల్లర్ తో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విసి అండ్ ఎండి డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర కచ్చితంగా అందేలా సంబంధితఅధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెంటపాడు మండలం ప్రత్తిపాడులో కోతకు వచ్చిన పంటను పరిశీలించిన అనంతరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



రైతుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రయోజనాలను వివరించారు. అనంతరం దేవి శ్రీ రైస్ మిల్లును సందర్శించి సీఎంఆర్ డెలివరీలను ప్రభుత్వం నిర్ణయించిన 90రోజులు కాలవ్యవధిలోపు అందించా లని రైస్ మిల్ యాజమాన్యానికి తెలిపారు. అనంతరం తాడేపల్లి గూడెం సిడబ్ల్యూసి బఫర్ గోడౌన్‌ను సందర్శించి బియ్యం డెలివరీ ఎలా జరుగుతుందని తెలుసుకున్నారు. సంబంధిత సిబ్బంది బియ్యం సేకరణ చేసి నిల్వ చేయడంతో పాటు, ఇతర జిల్లాలకు పంపించాల్సి వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో ఖతీభ్ కౌసర్ భానో, సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు,డియస్ వో యన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, తహాశీల్దార్లు ఏడిదకోట శ్రీనివాసు, యం.సునీల్ కుమార్, ఏడిఏ పి.మురళీ కృష్ణ, మండల వ్యవసాయ శాఖఅది , కారులు,రైతుసేవా కేంద్రం, రెవిన్యూ, సివిల్ సప్లై,వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం

**ఈ నెల 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!**

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడురావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో! మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయటపడ్డాడు? అనేది తెలియాలంటే వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమా చూడాల్సిందే. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు. ప్రతి ఒక్కరి నటన ప్రేక్షకులను ఆకట్టుకోగా, భావోద్వేగం, హాస్యం మేళవింపుతో సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య సంయుక్తంగా నిర్మించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ




ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి. వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు!

## దీపం - 2 పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్:** శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి భీమవరం పట్టణం 31వ వార్డు దుర్గాపురంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం పథకం–2లో ఉచిత గ్యాస్ సిలిండర్ పొందిన సుమారు పదిమంది లబ్ధిదారుల కుటుంబాలను కలిసి మాట్లాడారు. మీరు ఏమి పనులు చేస్తారు, మీ కుటుంబాలు సంతోషంగా ఉన్నాయా, పిల్లలను బాగా చదివిస్తున్నారా, దీపం పథకం–2లో భాగంగా దీపావళి కానుకగా ప్రభుత్వం ఉచితంగా అందించిన గ్యాస్ సిలిండర్ వల్ల మీకు ఉపయోగంగా ఉందా, గ్యాస్ సిలిండర్‌కు సంబంధించిన డబ్బులు మీ బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయా, చూసుకున్నారా అని లబ్ధిదారుల్ని అడుగగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఉచిత గ్యాస్ సిలిండర్ మాకు అందినదని, మా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని, కూలి పనులు చేసుకునే మేము గతంలో గ్యాస్ ధర భరించలేక కట్టెల పొయ్యి మీద వంట చేసుకునేవారమని, ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ ఇవ్వడం వలన మా కష్టాలు తీరాయన్నారు. త్వరగా వంట చేసుకుని పిల్లల్ని చక్కపెట్టుకొని బడికి పంపడానికి, మేము పనులకు వెళ్లడానికి సమయం కలిసి వస్తుందని ఉపయోగకరంగా ఉందని, ఈ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటామని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి వద్ద ఆనందంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.876 వుందని,దీనిలో రూ.25 రాయితీ, మిగిలిన రూ.851లు విడివిడిగా జమవుతాయని తెలిపారు. మీ ప్రాంతంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న బియ్యం, కందిపప్పు, పంచదార కార్డుదారులందరు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంలో భీమవరం తహసిల్దార్ రావి రాంబాబు, ఆర్.ఐ ఎ.సురేష్ తదితరులు ఉన్నారు.

## ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పొలమూరు గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని శుక్రవారం ఆర్డీవో దాసిరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సేవ కేంద్రంలో వరి తేమశాతం తెలిపే టెక్నికల్ మిషన్ ను రిజిస్టర్లు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు ఇంతవరకు రైతు సేవ కేంద్రం ద్వారా రైతులు నుండి ఎంత ధాన్యం సేకరించారు. సంబంధించిన రైతుల ఖాతాలలో 48 గంటలలో డబ్బులు జమ అవుతున్నాయా తదితర వివరాలను అడిగారు. రైతుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ ఇంకా ఎంతమంది రైతులు కోతలు కొయ్యాలి కల్లాల్లో ఉన్న ధాన్యము వివరాలను ఎప్పటికప్పుడు సంబంధించిన అధికారులు తెలుసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. గోనే సంచులు కొరత లేకుండా చూసుకోవాలన్నారు. వాతావరణంలో మార్పులు ఉన్నందున రైతులు తొందరపడి మధ్య దళారులు మాటలకు మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం చేయాలని ఆర్డీవో దాసిరాజు కోరారు. ఈ సందర్భంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామ సర్పంచ్ అనిత యేసుపాదం సేవలకు హర్షం

**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండలపరిధి ఈదర గ్రామ సర్పంచ్ దొండపాటి అనిత ఏసు పాదం గ్రామంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఈదర గ్రామ పంచాయితీ పుట్టుక నుండి గ్రామ పంచాయితీ పై దొరల పాలన సాగుతున్నదని,దాన్ని తిప్పి కొట్టి, స్వయం శక్తితో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా ఎన్నికై నేటి వరకూ గ్రామ అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళుతున్నారని, గ్రామ ప్రజలు హర్షస్తున్నారని, సర్పంచ్ అనిత యేసు పాదం ప్రతి దినం గ్రామంలో పారిశుధ్యం పరిశుభ్రత పనుల పర్యవేక్షణ, గ్రామ ప్రజలకు అందుబాటులో" ఉంటూ గ్రామ పౌరుల సమస్యల పరిష్కారం దిశగా, అధికారులతో మాట్లాడి కుల,మత, వర్గ రాజకీయ విభేధాలకు తావులేకుండా,నిష్పక్షికంగా సమస్యల పరిష్కారంలో న్యాయము వైపు మగ్గుచూపి,జనాదరణ పొందుచున్నా రానిఅన్నారు. ఈదర గ్రామం లో గత పాలకులు ఎస్సీ కాలనీను ఓటు బ్యాంకుగా చూశారని, షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి నిధులు రాజకీయ నాయకుల వ్యక్తిగత అవసరాలకు,సిమెంట్ రోడ్లు వేసుకొని,దళిత వర్గంలోని కొందరు అనుచరవర్గంతో దౌర్జన్యం చేయించగా,నేడు దళిత సర్పంచ్ ఆధ్వర్యంలో



ఈదర గ్రామము లోని ఓసి,బి.సి,యస్.సి, ఏరియాలలో" తెలుగు దేశం పార్టీ పెద్దలతో" పోరాడి నిధులు సాధించి, సి.సి.రోడ్లు, డ్రైనేజి,వ్యవస్థను, వర్గ విభేదం,తారతమ్యం లేకుండా గ్రామాన్ని అని విధాలుగా అభివృద్ధిలో నడిపిస్తున్నారని,గ్రామ ప్రజలు కొనియాడుచున్నారని అన్నారు. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ అనిత ఏసుపాదం సోదరుడు దొండపాటి చిట్టిబాబు,సహాయ సహకారాలు అందిస్తూ ఉండటమే కారణమని, ఈ సందర్భంగా సురేష్ తెలిపారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,మెడికల్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్‌కు కనీస వేతనం అమలు చేయాలని ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రెప్రెజెంటేటీవ్స్ (సి ఐ టి యు) జిల్లా కలెక్టర్ కు వినతి.శుక్రవారం సాయంత్రం ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో జరుగుతున్న ధర్నాకు మద్దతుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బివి సత్యనారాయణ మాట్లాడుతూ మందులపై జిఎస్టి ఎత్తివేయాలని మెడికల్ రిప్రజెంటీటీస్‌కు కనీస వేతనాలు అమలు చేయాలని ఫార్మా రంగంలో కార్మిక చట్టాలను అమలు చేయాలని పలు రకాల డిమాండ్స్‌తో ఈరోజు ఢిల్లీలో యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ ధర్నాకు మద్దతుగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేసి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నామని తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్.ఓ,వి.విశ్వేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.కిషోర్, మెడికల్ రిప్రజెంటేటీస్ యూనియన్ నాయకులు ఉమా మహేష్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓకు సచివాలయ ఏఎన్ఎంలు వినతి పత్రం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయంలో గ్రేడ్ 3 ఏఎన్ఎంలు పనిచేస్తున్న సిబ్బందికి ఇతర శాఖల పనులు అప్పజెప్పడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలియజేస్తూ ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సేవలు అందించవలసిన సిబ్బందిని, పంచాయతీరాజ్, ఇతరశాఖలపనులుచేయిస్తూ ఇబ్బందుల కు గురి చేస్తున్నారని అన్నారు. ఇటీవల ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల ప్రకారం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఏయన్ఎంలను ఇతరపనులకు ఉపయోగించ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏ యన్ ఎంలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు,సోషల్ మీడియా దుర్వినియోగం పతనానికి నాంది



**ఏలూరు,మేజర్ న్యూస్:** పోణంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు,సోషల్ మీడియా దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా నవజీవన్ బాల భవన్ బోస్కో డి అడిక్షన్ సెంటర్ ప్రోగ్రాం మేనేజర్ జక్కుల ఆంజనేయులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు,సోషల్ మీడియా వాడకం వలన బాలబాలికలు ఆలోచన విధానం మారింది సమయానికి ఆహారం తీసుకోవడం లేదు సమయానికి నిద్రపోవడం లేదు బాల్యంలోనే నేరాలకు ఘోరాలకు పాల్పడుతున్నారు కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయి అన్నారు. ఎవరైనా మత్తుకు గురైతే నవజీవన్ బాల భవన్ వారిని సంప్రదించవచ్చు అని మా ఫోన్ నెంబర్ 9490492020 తెలియజేశారు. అనంతరం పొనంగి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జివిస్ పద్మజ మాట్లాడుతూ సొసైటీలో మత్తు పదార్థాలు వాడకం అలానే సోషల్ మీడియా వాడకం చాలా ఎక్కువ కనిపిస్తూ ఉంది ఈ మత్తు పదార్థాల వాడకం సోషల్ మీడియా వాడకం వలన పిల్లలు పతనానికి ప్రధాన కారణంగా ఉన్నాయి అన్నారు. స్కూల్ టీచర్స్ అయినా,టి.బాల సుబ్రహ్మణ్యం,ఎం.మాణిక్యాలరావు, కె.రోహిణి, పి.ఆంజనేయ స్వామి ఎం.జయసుధ,ఎం.అపర్ణ నవజీవన్ బాల భవన్ సిబ్బంది పి.పార్వతి పి.ధనలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర వైసీపీ ముదిరాజ్ సంఘ అధ్యక్షునిగా కోమటి విష్ణువర్ధనరావు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ సంఘ అధ్యక్షునిగా ముదినేపల్లి మండలం చిగురు కోట గ్రామానికి చెందిన కోమటి విష్ణువర్ధనరావు ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘ అధ్యక్షునిగా నియమితులైన కోమటి విష్ణువర్ధనరావు ముదిరాజ్‌ను ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత,రాచూరి రాధ,కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు,హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గంట సంధ్య కోటేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు మోట్రు యేసుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, శీలంరామకృష్ణ అభినందించారు.

## వైఎస్ఆర్ సిపి కోసం కష్టపడి పని చేస్తాను



**కైకలూరు,మేజర్ న్యూస్,** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోమటి విష్ణువర్ధన్ వైస్సార్సీపీ రాష్ట్ర ముదిరాజ్ సంఘ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా తనకు ఈ అవకాశాన్ని కల్పించిన,ఏలూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ని,ఏలూరు రోడ్‌లో గల వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, సాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసాన్ని ఉంచి, తనకు ఈ పదవీ బాధ్యతలు అప్పగించిన వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, తాను ఈ బాధ్యతలకు అర్హుడునని గుర్తించి తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన దూలం నాగేశ్వరరావుకి ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని అన్నారు. తనపై పెట్టిన ఈ బాధ్యతను నెరవేర్చేందుకే కష్టపడి పనిచేస్తానని మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే ందుకు తను విస్తృతంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, పాము రవికుమార్, బత్తిన కిషోర్,గంట కోటేశ్వరరావు సంధ్య, చొప్పర్ల సునీత, మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ,గోదావరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాపు వన సమారాధనకు గ్రామాల్లో ప్రచారం



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** డిసెంబర్ ఒకటో తేదీన మండలంలోని సీతారాంపురం పంచాయతీ కొండవీటి వారి తోటలో జరిగే కాపు వన సమారాధనకు కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. శుక్రవారం గొంది గ్రామంలో వన సమారాధన కరపత్రాలను సంబంధిత కుటుంబాలకు అందజేసి అందరూ హాజరు కావాలని సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలోకోటిపల్లి వెంకటేశ్వరరావు, అడబాల అయ్యప్ప నాయుడు, శంకు భాస్కర నాయుడు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, పులపర్తి ప్రతాప్, పులకం దం వీర రాఘవులు, య ర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 3వేల కుటుంబాలకి సోషల్ సర్వీస్ సెంటర్‌చే నిత్యావసరాలు పంపిణీ






ఏలూరు,మేజర్ న్యూస్ : వరద అనంతరం పనులు లేక కుటుంబ పోషణ కోసం సతమతమవుతున్న ఏలూరు ఆర్‌సిఎం మేత్రాసనం పరిధిలోని ఏడు మండలాల పేద ప్రజలకు సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సి) నిత్యవసర సరుకులు పంపిణీ చేసింది.

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు,పి.గన్నవరం,ముమ్మిడివరం, ఐ.పోలవరం, అయినవల్లి భీమవరం,తాడేపల్లిగూడెం మండలాలలో ముంపునకు గురైనటువంటి పలు గ్రామాలను సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బంది సందర్శించి, వారితో మాట్లాడిన పిదప ఏలూరు మేత్రాణులు డాక్టర్ జయరావు పొలిమేర తండ్రి ఆదేశాలమేరకు,డైరెక్టర్ రెవ.ఫాదర్ టి.ఇమ్మానుయేల్ సహకారంతో 3వేల వరద పీడిత కుటుంబాలకు సిబ్బంది మూడు రోజులు పర్యటించి నిత్యవసర సరుకులుపంపిణీ చేసినట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచారణ గురువులు, సంఘస్తులు,ప్రభుత్వ అధికారులు,సోషల్‌సర్వీస్ సెంటర్ సిబ్బంది,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ కృపానందం. ఎస్కాసు కలిసి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఎన్.కృపానందం మాట్లాడుతూ వరద సమయాల్లోనే కాదు, వరద తదనంతరము కూడా మీకు ఈ నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన బిషప్ డాక్టర్ జయరావు పొలిమేర,రెవ.ఫాదర్ టీ ఇమ్మానుయేల్ కోసం ప్రార్థించాలని కోరారు. ఆపద సమయంలో ఒకరికొకరు సహాయపడటం అనేది మానవ నైజంగా మారాలంటూ,అదేవిధంగా ఎల్లప్పుడూ సోషల్ సర్వీస్ సెంటర్ ఎల్లవేళలా సహాయం అందిస్తుందని వివరించారు.

## వార్డులలో సమస్యలు తెలుసుకున్న కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాల మర మ్మతులు తదితర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రజల వద్దకు మున్సిపల్ కమీషనర్ అంజయ్య స్వయంగా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.శుక్రవారం ఆయన పలు వార్డులలో పర్యటిం చారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్. సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ విజయవాడ సంచాలకుల ఆదేశాల మేరకు యు.పి.ఎస్.సి. నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రాధమిక, తుది పరీక్షల కొరకు బి.సి. స్టడీ సర్కిల్,గొల్లపూడి, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్. నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాకు చెందిన అర్హత గల వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్ కులాలు(ఎస్.సి.) షెడ్యూల్ తెగలకు (ఎస్.టి) చెందిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము,ఆధాయ ధృవీకరణ పత్రము, ఆధార్‌జిరాక్సులు2పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈనెల 24లోపు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార కార్యాలయము,కలక్టరేట్ కాంపౌండ్,ఏలూరు నందు దరఖాస్తు చేసుకోవలన్నారు. దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు 27 న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని,అందులో ఎంపికైన 100 (బి.సి. 66శాతం ఎస్.సి 20శాతం ఎస్.టి.14శాతం)మందికి రిజర్వేషన్ ప్రాతిపదికన బి.సి.స్టడీసర్కిల్, గొల్లపూడి, విజయవాడ ,ఎన్.టి.ఆర్.జిల్లాలో ఉచితశిక్షణ, బసభోజనవసతి ఉంటుందన్నా రు.వివరములకు ఫోన్:75691 84335 ద్వారా సంప్రదించ వచ్చాన్నారు.

## గోనే సంచులు కొరత లేకుండా చూడాలి



**పాలకోడేరు మేజర్ న్యూస్** రైతు సేవా కేంద్రాల్లో గోనే సంచులు కొరత లేకుండా నిల్వ వుండాలని రైతులకు ఇబ్బంది తలెత్తకూడదని భీమవరం ఆర్ డి వో సూచిం చారు.ఆయన శుక్రవారం నాడు గొరగనమూడి లోని రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం శృంగవృక్షం వెళ్ళి ఎస్వీవీ సత్యనారాయణ ఎం ఆర్ ఎం రైస్ మిల్లు ను తనిఖీ చేసారు. దీపం పథకం పరిధిలోని గ్యాస్ వినియోగదారులను కలిసి ఉచిత గ్యాస్ పథకం కింద డబ్బులు బ్యాంక్‌లో పడుతున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు..అందరూ పడుతున్నాయని ఇబ్బందులు లేవని తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్‌డిఓ వెంట మండల సివిల్ సప్లై అధికార అది శేషయ్య నాయుడు ఉన్నారు.

# అభయ మహిళా రక్షక దళ సభ్యుల గస్తీ చర్యలు






ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిలాల్లో ఏలూరు,నూజివీడు,జంగారెడ్డిగూడెం,పోలవరం సబ్ డివిజన్లో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అభయ రక్షక మహిళా రక్షక దళ సభ్యులు మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరగకుండా గస్తీని నిర్వహించిన అన్ని పోలీస్ స్టేషన్ అభయ మహిళా రక్షక దళ సభ్యులు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో స్కూళ్లు కాలేజీలు పబ్లిక్ ప్లేసులు బస్టాండ్లు తదితర ప్రదేశాలలో మహిళలపై ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా అభయ రక్షక మహిళ సిబ్బంది మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అభయ రక్షక మహిళ దళ సభ్యులు. మహిళలకు గాని ఎవరికి అయినా అత్యవసరమైనటువంటి పరిస్థితుల్లో వెను వెంటనే పోలీసువారి సహాయం పొందాలంటే డయల్ 112 ఫోన్ చేసిన 10 నిమిషాల వ్యవధిలో బాధితులకు రక్షణ కల్పించేలాగా జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు. అభయ రక్షక మహిళా సిబ్బంది బాధితులకు సత్వర రక్షణను కలగ చేస్తారని,సిబ్బంది ప్రజలకు మహిళలకు విద్యార్థినిలకు భరోసా కల్పించారు.

## ఉపాధి హామీ కార్మికులకు 100 రోజులు పని చూపించాలి




**పెనుగొండ,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనిలో 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు "ఉన్నతి"కార్యక్రమంలో భాగంగా 3 నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రూ.9వేలు-అందజేసామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి, వరలక్ష్మి గ్రూపు ఉపాధి మేటు కాసాని వరలక్ష్మి సర్పంచ్ కె.పెద్దిరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు షేక్ పాదుషా మాట్లాడుతూ అన్ని కుటుంబాలకు పని ఇచ్చే విషయంలో ప్రభుత్వం 100 రోజులు పని చాలా కుటుంబాలకు చూపించిన పరిస్థితి లేదన్నారు. ఇతర రకాల వ్యవసాయ పనులు చూపించడం ద్వారానే అందరికీ పనులు కల్పించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వంద రోజులు పూర్తి చేసుకున్న వారికి "ఉన్నతి" కార్యక్రమం కొన్ని కుటుంబాలకే పరిమితం చేయకుండా ఉపాధి పని చేసే అన్ని కుటుంబాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులు మాదు మల్లేశ్వరి, కొండేటి సుబ్బలక్ష్మి ,మిద్దే మంగమ్మ, కోమటి సత్యవతి, కోమటి సుబ్బారావు, మిద్దే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడైన భర్తకు శిక్ష

ఏలూరు,మేజర్ న్యూస్: భర్త వేధింపులు భరించలేక భార్య తన కూతురితో సహా గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడైన భర్తకు 10 సం.ల కారాగార శిక్ష,రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పిన ఐదవ అదనపు జిల్లా జడ్జి,మహిళా కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి జి.రాజేశ్వరి. ఏలూరు జిల్లా ధర్మాజీగూడెం పోలీసు స్టేషనులో 2016లో నమోదైన భర్త వేధింపుల కేసులో నిందితుడైన లింగపాలెం మండలం బాదరాల గ్రామానికి చెందిన దొండపాటి కోటేశ్వరరావు తండ్రి పెద్ద వెంకటేశు అనే అతనికి ఏలూరు మహిళా కోర్టు 5వ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి 10 సం.లు కారాగార శిక్ష,రూ.5వేలు జరిమానా విధిస్తూ శుక్రవారం సాయంత్రం తీర్పు వెల్లడించారని ,ఆ జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తెలిపారు.

– ఈకేసు వివరాలు ఇలా ఉన్నాయి

-లింగపాలెం మండలం బాదరాల గ్రామానికి మృతురాలు ప్రభావతికి అదే గ్రామానికి చెందిన దొండపాటి కోటేశ్వరావుతో 2010లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలు ప్రభావతి చిన్నతనంలోనే తన తల్లి మృతి చెందగా తన తండ్రి వేరే వివాహం చేసుకొని ఊరివిడిచి వెళ్లిపోయాడు. దీనితో మృతురాలు ప్రభావతిని తన మేనమామ పెంచి పెద్ద చేసి వివాహం చేసాడు. ప్రభావతితో వివాహం కాకముందు నుంచే దొండపాటి కోటేశ్వరరావుకి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను అనేక విధాలుగా వేధింపులు గురిచేశాడు. పలుమార్లు పెద్దల్లో పెట్టి నచ్చజెప్పిన భర్త కోటేశ్వరావులో ఏమాత్రం మార్పు రాలేదు. భర్త వేధింపులతో తీవ్ర మనస్థాపానికి గురైన మృతురాలు ప్రభావతి తాను చనిపోతే తన ఇద్దరు పిల్లలును చూసేవారు ఉండరని భావించి, తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని 2016 ఎప్రిల్ 13 తేదీన నూజివీడు-వట్లూరు మధ్య రైల్వే ట్రాక్ మీదకు వచ్చి గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనలో ప్రభావతి తన కుమార్తె ఇద్దరు చనిపోగా కుమారుడు ప్రాణాలతో బయటపడ్డడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతురాలి నివాసం ధర్మాజీ గూడెం పోలీసు స్టేషన్ పరిధి కావడంతో ఈ కేసును తదుపరి దర్యాప్తు నిమిత్తం ఆ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. అప్పటి జంగారెడ్డిగూడెం డిఎస్పీగా ఉన్న జె.వెంకటరావు కేసును నమోదు చేసి విచారణ చేసి కోర్టులో చారి సీటు దాఖలు చేశారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టడానికి ధర్మాజీ గూడెం పోలీసులు సహాకరించారు. కోర్టులో మృతురాలు తరపున సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు ప్రవేశ పెట్టి వాదనలను త్వరతగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టారు.

# ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు సమయపాలన పాటించాలి

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- వైద్యాధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది, వైద్యులంతా తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.శుక్రవారం స్ధానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ తీరుపై సంబంధితఅధికారులు,సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మినిస్టీరియల్ సిబ్బంది అంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి వైద్యులు, మినిస్టిరియల్ స్టాప్ ఎఫ్ఆర్ఎస్ హాజరును ప్రతిరోజు ఉదయం 9.30 గంటల కల్లా తనకు నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఆసుపత్రి నిర్వహణపై వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధించి ఉదయం 10.30 గంటల లోపు రిజాయిండర్లు సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత నివారించేందుకు డిఆర్పి వైద్య విద్యార్ధుల నియామకంపై డిసిహెచ్ తో కలెక్టర్ సమీక్షిస్తూ ఈ విషయంపై ఆశ్రమం ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి విద్యార్ధులను చైతన్యం పరిచి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చే బెస్ట్ డిఆర్‌పిలకు అవార్డులు అందించి సత్కరిస్తామన్నారు. అదే విధంగా డిప్యూటేషన్ పై ఇద్దరు వైద్యులను క్యాజువాలిటీ సేవలు అందించేందుకు నియమించాలని డిఎంహెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ బోధనాసుపత్రికి సంబంధించిన హాజరును కూడా ఉదయం 10 గంటల కల్లా సమర్పించాలన్నారు. సదరం, డా.ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల కు సంబంధించి సదరం సర్టిఫికెట్ల జారీకి వైద్యుల కొరత ఉన్నందున ఈవిషయంపై వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శికి అవసరమైన ప్రతిపాధనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి బయట పార్కింగ్ చేసి ఉన్న ప్రైవేట్ అంబులెన్స్ లకు సంబంధించి ఆర్ టిఓతో సమన్వయం చేసుకొని ధరల పట్టిక బోర్డును క్యాజువాలిటీ వార్డు వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.ఎస్. రాజు, డిఎంహెచ్ఓ డా.ఎస్. శర్మిష్ట, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, ఆర్.ఎం.ఓ.డి.దుర్గాకుమార్, ఏలూరు ఆర్డిఓ అచ్యుతఅంబరీష్, ఆసుపత్రి ఎడి కుమార్, ఆసుపత్రి మినిస్టీరియల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక,మానసిక ఆరోగ్యం : జిల్లా ఎస్‌పి





ఏలూరు,మేజర్‌స్యూస్: జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌ను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించినారు. ముందుగా జిల్లా ఎస్పీని పుష్ప గుచ్చం అధికారులందరూ ఆహ్వానం పలికి, పోలీసు అధికారులు సబ్ డివిజన్ జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పోలవరం సబ్ డివిజన్ నూజివీడు సబ్ డివిజన్,ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జండా వందనం చేసికార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా స్పోర్ట్స్ మీట్‌నకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు బెలూన్‌లను ఎగరవేసి జిల్లా స్పోర్ట్స్ మీటింగ్ ప్రారంభించిన శుభ సూచకముగాబెలున్‌లను ఎగరవేశారు.ఈసందర్భంగా జిల్లాఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఐపీఎస్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించిన నేపథ్యంలో ఈ స్పోర్ట్స్ మీట్ ప్రథమము అని,వారు నేషనల్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్‌లో ఉన్న సమయంలో ఎంతో సమయం ప్రాక్టీస్ చేయడానికి ఉపయోగించే వారము అని,ప్రజాక్షేత్రం శాంతిభద్రతల పరిరక్షణకోసం ఉద్యోగ నిర్వహణలో పనిచేస్తున్న కూడా అతి తక్కువసమయంలో ప్రాక్టీస్‌చేసి కవాతునుచక్కగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరిని అభినందించినారు.నిత్యం ఉద్యోగ నిర్వహణలో అలుపెరుగని అధికారులు అందరూ స్పోర్ట్ మీట్ ను నిర్వహిస్తే పోలీసు అధికారులందరూ ఆరోగ్యంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని ఎప్పుడైతే పోలీసు అధికారులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా దృఢంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు,ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్ ఎస్ శేఖర్,ఏఆర్‌డిఎస్‌పి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వారంలో పోలవరం రానున్న సీఎం చంద్రబాబు

- నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం
- జీలుగుమిల్లి మండలంలోని ఆయుధ కర్మాగారం ఏర్పాటు
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభించి ఎప్పటిలోగా పూర్తి చేసేది సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటిస్తారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన తెలుగు దేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు రానున్నారని ఎంపీ తెలిపారు. అధికారులు, తాను ఎప్పుడు పర్యటనకు వెళ్లినా పోలవరం నిర్వాసితుల నుంచి అర్జీలు వెల్లువెత్తుతున్నాయని ఎంపీ స్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే ఆయుధ కర్మాగారం జీలుగుమిల్లి మండలంలోనే ఏర్పాటు చేస్తున్నామని,దీనికి అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు తమకు పూర్తిగా సహకారం అందించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో ట్రేడింగ్ కు సంబంధించిన పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికులు ముందుకు వచ్చారని, జనవరి లేదా ఫిబ్రవరి నెలలో పరిశ్రమ పనులు ప్రారంభించడానికి శంకుస్థాపన చేస్తామని ఎంపీ శుభవార్త చెప్పారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయటానికి సహకరించాలని పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ఒక్కో పార్లమెంటుకు 100 కోట్లు కేటాయించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలత వ్యక్తం చేశారని ఎంపీ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో నిలిచిన పంచాయతీ భవనాలను త్వరగా పూర్తి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన టీడీపీ నాయకులు



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** కుక్కునూర్ టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కు శాశ్వతా సభ్యత్వం రూ.1లక్ష రూపాయలును వారికీ అందజేశారు ,మండలంలో సభ్యత్వంలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎంపీ పుట్టా మహేష్‌కు తెలియజేసారు. అందుకు వారు సభ్యత్వం చేస్తున్నా ప్రతి కార్యకర్తకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు ఎంపీని కలిసిన వారిలో చుంచు సత్యనారాయణ పిచ్చుకుల రాజు అల్లాడి సురేష్ తదితరులు ఉన్నారు

## శ్రీ చైతన్య స్కూల్లో నాసా కిట్లు బహుకరణ



**కైకలూరు, మేజర్ న్యూస్:** స్ధానిక శ్రీ చైతన్య స్కూల్లో కైకలూరు నందు ప్రొఫెసర్ విజయ్ కుమార్ చేతుల మీదగా నాసా కిట్ల బహుకరణ నిర్వహించినారు. మొత్తం 23 మంది విద్యార్థులు నాసా కాంటెస్ట్లో పాల్గొంటున్నారు. ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆకాశంలో నివసించడానికి అణువుగా ఇల్లు హొటల్స్ ఎలా నిర్మాణం చేయాలి అనే అంశాల మీద విద్యార్థులు గీసిన మోడల్స్ ను చూసి వారు చేస్తున్న ఈ ప్రయత్నం చాలా గొప్పదని అందర్నీ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్ పార్ధసారధి, ఏలూరు రీజినల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయ భాస్కర్ , ప్రిన్సిపాల్ డి. సురేంద్ర, ఏలూరు జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల ఏవో పి దానయ్య , పాఠశాల డీన్ పి నరేష్ కుమార్ ,పాఠశాల సి ఇంచార్జ్ జి ఏసుబాబు , నాసా ఇంచార్జ్ ఎండి తాసుద్దీన్,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రేడ్ 3 ఏఎన్‌ఎంలలకు వైద్య ఇతర పనులను కేటాయించరాదు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగ మండలం పెదకడమి గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో పులవర్తి శ్రీనివాసరావుని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ బట్టు.విజయవర్ధన్ బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ వార్డు సచివాలయలో గ్రేడ్ 3 ఏ ఎన్ ఎం లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వైద్య ఆరోగ్య యేతర పనులు (వైద్య ఆరోగ్య శాఖకు సంబంధం లేని విధులు )కేటాయించరాదని పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019వ సంవత్సరం నుండి గ్రామ వార్డు సచివాలయ లో పనిచేస్తున్న గ్రేట్ త్రీ ఏఎన్‌ఎం లకు వైద్య ఆరోగ్య శాఖ కు మదర్ డిపార్ట్మెంట్‌గా చూపుతూ డిఎంహెచ్వో ఆధీనంలో వైద్యధి కారు లు డీడీవోలుగా విలేజ్ హెల్త్ క్లినిక్ లకు అనుసంధానం చేశారని అనేక విధులు నిర్వహిస్తున్నారని పని భారం ఎక్కువగా ఉందని ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ,104, ప్లానింగ్ ,ఫ్యామిలీ వెల్ఫేర్ నిమిత్తము యాంటీ నేటల్ విజిట్ పోస్ట్ నేటల్ విజిట్ లకు నాలుగు దఫాలుగా పి ఎం ఎస్ ఎం ఏ లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము,సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు.

అదేవిధంగా కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు గౌరవ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు జిల్లా కలెక్టర్లకి ఆదేశాలిస్తూ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవర్ధన్ బాబుతో పాటుగా గ్రేట్ త్రీ సంఘం నాయకురాలు పల్లికొండ రాణి,ఎం ఎల్ హెచ్ వివిఎన్.పావని,ఆశా కార్యకర్తలు ఎం దుర్గ ,పి కరీమునిససా తదితరులు పాల్గొన్నారు.